క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: బ్రెయిన్‌స్ట్రోక్‌తో బాధపడుతూ వైద్యానికి వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్న 12వ వార్డుకు చెందిన సి.గంగమ్మ అనే నిరుపేద మహిళ కుటుంబానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అండగా నిలిచి ఆర్థిక చేయూతనందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గంగమ్మ కుటుంబానికి రూ.2.50 లక్షలు మంజూరు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తన నివాసంలో కౌన్సిలర్ చిన్నం పెద్ద వెంకటేశ్వర్లు, వార్డు ఇన్‌చార్జ్ సి.ఎల్లప్ప సమక్షంలో గంగమ్మ భర్తకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు సీఎం జగన్, ఎమ్మెల్యే వైవీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు లింగన్న, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష నేరం



లింగ వివక్షతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: లింగ వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని గార్లదిన్నె పీహెచ్‌సీ డాక్టర్ గౌతమి అన్నారు.శుక్రవారం స్థానిక మోడల్ స్కూల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో లింగ వివక్షతపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించారు. డాక్టర్ మాట్లాడుతూ బాలబాలికలను సమానంగా చూడాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల కౌమార దశ లోనే గర్భం ధరించి బాలికలు ఇబ్బంది పడుతున్నారన్నారు.ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ చేసిన వారికి రూ.10 వేలు జరిమానా, మూడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లోక్‌నాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి నాగేశ్వరయ్య, పీహెచ్ ఎన్. అరుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లాభసాటి వ్యవసాయానికి కృషి



మాట్లాడుతున్న డాక్టర్ విశాలాక్షి

బుక్కరాయసముద్రం: రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించేలా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కృషి చేయాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం గుంటూరు శాస్త్రవేత్త డాక్టర్ విశాలాక్షి సూచించారు. శుక్రవారం మండలంలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో 42వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి నంద్యాల పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ వెంకటేశ్వర్ల అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ పంటల సాగులో రైతులు ఆర్థికాభివృద్ధి చెందేలా శాస్త్రవేత్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సహదేవరెడ్డి, కదిరి ఏఆర్ఎస్ హెడ్ డాక్టర్ సంపత్‌కుమార్, రెడ్డిపల్లి ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి, ఏడీ డాక్టర్ రత్నకుమార్, కేవీకే శాస్త్రవేత్తలు సుధారాణి, డాక్టర్, శశికళ, డాక్టర్ కిషోర్‌కుమార్ రెడ్డి, డాక్టర్ మాధవి, చందన, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

పెద్దపప్పూరు: మండలంలోని అమ్మలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న లోహిత్‌కుమార్ బ్లడ్ క్యాన్సర్‌తో వారం రోజులుగా బెంగుళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న పాఠశాల విద్యార్థులు స్పందించి లోహిత్ కుమార్ చికిత్స కోసం రూ.11,500 విరాళాలుగా సేకరించి ఉపాధ్యాయులకు అందజేశారు. ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థి తల్లిదండ్రులు శ్రీరాములు, లక్ష్మీదేవిని పాఠశాలకు పిలిపించి నగదు అందించారు. రెండు రోజుల్లో తాము కూడా ఆర్థిక సాయం అందజేస్తామని కుటుంబ సభ్యులకు ఉపాధ్యాయులు భరోసా ఇచ్చారు.

రంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు

గుత్తి రూరల్: తొండపాడులోని ప్రసిద్ధ మాణిక్య, బొలికొండ రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధితో పాటుగా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మాణిక్య రంగనాథ స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం మండలంలోని తొండపాడులో శ్రీరంగ కల్యాణ మండపంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన వసతులపై కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఆలయ కమిటీ ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షుడు జీవీ రామన్ మాట్లాడుతూ మాణిక్య రంగనాథ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు బాలమోహన్, కృష్ణ రంగయ్య, ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రంగయ్య, కోశాధికారి వెంకటరంగయ్య, సంయుక్త కార్యదర్శులు నాగరాజయ్య, మంచికంటి రామరంగయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పచ్చని పల్లెల్లో ఫ్యాక్షన్ గొడవలు రాజేసి..

- జేసీ సోదరులపై ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజం
- సంబరంగా ఆసరా చెక్కుల పంపిణీ



పెద్దవడుగూరులో 'ఆసరా' చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



యల్లనూరులో చెక్కు అందిస్తున్న శంకరనారాయణ, ఆలూరు, పైలా, వీరాంజనేయులు

పెద్దవడుగూరు/యాడికి: తాడిపత్రి నియోజక వర్గంలోని పచ్చని పల్లెల్లో జేసీ సోదరులు ఫ్యాక్షన్ గొడవలు సృష్టించి నాశనం చేశారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. పార్టీ మీటింగులు ఉన్నాయంటూ అమాయకులైన టీడీపీ కార్యకర్తలను తిప్పుకుంటూ.. అనుమతులు లేని ధర్నాలు చేస్తూ వారిని కేసుల్లో ఇరికిస్తున్నారన్నారు. శుక్రవారం పెద్దవడుగూరు మండలంలోని మహిళా సంఘాల సభ్యులకు వైఎస్సార్ ఆసరా చెక్కు అందజేశారు ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. మండలంలోని 709 సంఘాలకు రూ. 6.24 కోట్లు డ్వాక్రా అక్క చెల్లెమ్మల ఖాతాలకు జమ చేశారన్నారు. మండలంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించామన్నారు. ఈ సంవత్సరం వర్షాలు లేక డ్యాముల్లో నీరు లేకపోవడంతో సాగునీరు అందించలేకపోయామన్నారు. వర్షాలు లేవు, డ్యాముల్లో నీళ్ల లేవని తెలిసినా జేసీపీఆర్ బస్సు యాత్ర పేరుతో ప్రజల వద్దకు వచ్చి కల్లబొల్లి మాటలు చెబుతూ మోసం చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదరిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీడీ ఈశ్వరయ్య, మండల నాయకులు గూడూరు సూర్యనారాయణరెడ్డి, కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రంగస్వామియాదవ్, అనంతపురం పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, సర్పంచ్ వరలక్ష్మి, మండల యువజన విభాగం కన్వీనర్ కృష్ణారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, గోపి, గరుడశేఖర్ రెడ్డి, శ్రీరాములు, సుంకన్న, హరికృష్ణారెడ్డి, సత్యం రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల సమాఖ్య లీడర్లు, సీసీలు, డీసీలు, నాయకులు పాల్గొన్నారు.

▸▸ యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో శుక్రవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ యాడికి మండలంలో 796 పొదుపు సంఘాల్లోని 8,019 మంది డ్వాక్రా మహిళలకు సీఎం జగన్ నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కింద రూ. 7.42కోట్లు జమ చేశారన్నారు. ఎంపీపీ బొంబాయి ఉమాదేవి, యాడికి, లక్షుంపల్లె, తూట్రాళ్లపల్లె సర్పంచులు అనూరాధ, పద్మనాభరెడ్డి, సంజీవరాయుడు, యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకుడు భోగాతి బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీలు వెంకటనాయుడు, ఆగరాజు, రామ్మోహన్, నాయకులు ఏపీఎం చంద్రశేఖర్, ప్రశాంతి జిల్లా సమైక్య అధ్యక్షురాలు శేకున్‌బీ, సచివాలయాల మండల కన్వీనర్ శివప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు సాంబశివుడు, రసూల్, దండురాముడు, శివకేశవ రెడ్డి, రాగుల వెంకటరామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యాడికిలో ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు



యల్లనూరులో ఆసరా సంబరాలకు హాజరైన మహిళలు

చంద్రబాబు మాయమాటలకు మోసపోవద్దు

యల్లనూరు: చంద్రబాబు మాయమాటలకు అక్కచెల్లెమ్మలు మోసపోవద్దని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. వైకేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నాల్గో విడత వైఎస్సార్ ఆసరా సమావేశానికి పెనుగొండ ఎమ్మెల్యే, అనంతపురం ఎంపీ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, శింగనమల సమన్వయకర్త వీరాంజినేయులుతో కలసి ఆయన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అక్కచెల్లెమ్మలకు మరోసారి నమ్మించి మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యాడన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకుంటే మరిన్ని పథకాలతో పాటు ఆర్థికంగా అక్కచెల్లెమ్మలు బాగుంటారన్నారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో 125 సార్లు జగన్ బటన్ నొక్కి పేదల ఖాతాల్లో సంక్షేమ పథకాల డబ్బులు జమ చేశారన్నారు. ఇప్పుడు జగన్ అన్నకోసం ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థి కోసం కేవలం రెండు సార్లు బటన్ నొక్కాలని సభాముఖంగా అక్కచెల్లెమ్మలకు సూచించారు. అనంతరం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా మహిళలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా 588 సంఘాలకు గాను 5,882 మంది సభ్యులకు రూ.5,99,16,716 కోట్ల విలువ చేసే మెగా చెక్కును డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, యల్లనూరు సచివాలయ కన్వీనర్ జాఫర్, వెన్నపూసపల్లి సచివాలయ కన్వీనరు పెద్దిరెడ్డి, సర్పంచ్ పెద్ద ఓబులమ్మ, మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమ్మ, ఏపీఎం ముత్యాలప్ప, సీసీలు కులశేఖర్, నరసింహ, అబ్దుల్, అకౌంటెంట్ మీనాక్షి, డ్వాక్రా సంఘాల మహిళలు, యానిమేటర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న హర్షవర్ధన్ రెడ్డి



ప్రచారం చేస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

యాడికి/తాడిపత్రి అర్బన్/పెద్దపప్పూరు: : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని వైఎస్సార్ సీపీ నాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రాయలచెరువులోని శివాలయం వీధి, ఎస్సీ కాలనీల్లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం బైక్ యాక్సిడెంట్‌లో కాలు ఫ్యాక్చర్ అయి ఆస్పత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎస్సీ కాలనీకి చెందిన కుళ్లాయప్పను పరామర్శించి, రూ.5 వేలు ఆర్థికసాయం చేశారు. అలాగే తాడిపత్రి పట్టణంలోని 12వ వార్డు, పెద్దపప్పూరులో వైఎస్సార్‌సీపీ నాయకుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొనారు.

కోలాహలంగా సునామ జకినీమాత జాతర



పూర్ణ కుంభాలతో ఊరేగింపుగా వెళుతున్న దృశ్యం

గుత్తి: ఆరె కటికల ఆరాధ్య దైవం సునామ జకినీమాత ఉత్సవాల్లో రెండో రోజు శుక్రవారం జాతర కోలాహలంగా జరిగింది. దేశంలోనే ఏకైక ఆలయంగా ఖ్యాతిగాంచిన గుత్తి ఆర్ఎస్‌లోని సునామ జకినీమాత జాతరకు పెద్ద సంఖ్యలో ఆరె కటికలు తరలి వచ్చారు.సామూహిక కుంకుమార్చన, అభిషేకాలు, అయ్యప్ప స్వామి ఆలయంలో సునామ జకినీమాత ఉత్సవ విగ్రహానికి గంగ స్నానం, అక్కడి నుంచి జకినీమాత ఆలయం వరకూ పూర్ణ కుంభాలతో ఊరేగింపు నేత్రపర్వంగా సాగాయి. అనంతరం 10, ఇంటర్ తరగతుల్లో ప్రతిభ కనబరిచిన ఆరె కటిక విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేల మందికి అన్నదానం చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమాలను ఆరె కటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ రావు, సునామ జకినీమాత ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్‌రావు, సాయినాథ్, కోశాధికారి రామచంద్ర, గౌరవాధ్యక్షుడు మల్లేష్ రావు, మహిళావిభాగం గౌరవాధ్యక్షురాలు సరస్వతీ బాయి, కార్యదర్శి లక్ష్మీబాయి పర్యవేక్షించారు.

ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వైవీఆర్

సునామ జకినీమాత ఉత్సవాల ముగింపు రోజు ఆలయాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి సందర్శించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవీఆర్‌తో ఆపటు వైఎస్సార్‌సీపీ జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, పట్టణ కన్వీనర్ పీరాను ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఆలయంలో అదనపు గదుల నిర్మాణానికి రూ.2 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే ప్రకటించారు.

సంక్షిప్త వార్తలు

ట్యాబ్‌లు సద్వినియోగం చేసుకోండి

గుంతకల్లు రూరల్:ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఐటీ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని వైటీ చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యటించిన ఆయన ట్యాబ్‌ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు .

అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు

గుత్తి: పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో శుక్రవారం గుత్తి, గుత్తి మండలం, పామిడి మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సీడీపీఓ ఢిల్లీశ్వరి మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నాగేశ్వరి, ప్రియాంక, రామలక్ష్మి, షాహిదా, గౌరి తదితరులు పాల్గొన్నారు.

26న కాంగ్రెస్ సభ

తాడిపత్రి అర్బన్: జిల్లా కేంద్రంలో ఈ నెల 26న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పీసీసీ మాజీ అధ్యక్షుడు శైలజానాథ్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం మధ్యా హ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే కాంగ్రెస్ ఎన్నికల బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్యం ఠాగూర్, పీసీసీ చీఫ్ షర్మిల, సీనియర్ నాయకులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి తదితరులు హాజరవుతారన్నారు.

ఘనంగా సంత్ గాడ్గే మహరాజ్ జయంతి

తాడిపత్రి అర్బన్: సంత్ గాడ్గే మహరాజ్ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా రజక సెల్ కన్వీనర్ గుజ్జారి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్లో గాడ్గే మహరాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్‌యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు, ఓబీసీ పట్టణాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లలో రాళ్ల తొలగింపు

గుంతకల్లుటౌన్: పట్టణ శివారులోని ఉరవకొండ రోడ్డు, బళ్లారి రోడ్డులో సర్వే నెంబర్ 369, 399, 400లో అనుమతి లేకుండా వేసిన లే అవుట్లను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య ఆదేశాల మేరకు ఏసీపీ అబ్దుల్‌సత్తార్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ ఆధ్వర్యంలో ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది అనధికార లే అవుట్లలో పాతిన రాళ్లను జేసీబీ చేత తొలగించారు. ప్రజలు అనధికార లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలి

బుక్కరాయసముద్రం: ఇంజినీరింగ్ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవా గుణం అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి సూచించారు. శుక్రవారం మండలంలోని రోటరీపురంలో ఉన్న ఎస్ఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో గార్లదిన్నె మండలంలోని కన్నంపల్లి గ్రామంలో ఏడు రోజుల పాటు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్‌వలి, గ్రామపెద్ద రమణారెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ వీరా, ఎస్ఆర్ఐటీ కళాశాల ఈఈఈ విభాగం అధిపతి మేరీమాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిన్న పుల్లయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సత్యనారాయణరెడ్డికి సన్మానం

నార్పల: వైఎస్సార్‌సీపీ నాయకుడు, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డిని మండలంలోని ముస్లింలు శుక్రవారం స్థానిక ఈద్గా మసీదులో ఘనంగా సన్మానించారు. ముస్లింలు మాట్లాడుతూ ఈద్గా మసీదు అభివృద్ధి కోసం ఆయన ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించారన్నారు.కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు శ్రీరాములు, మాజీ సర్పంచు ఖాదర్ వలిఖాన్, ఖాజీ ఫయాజ్ బాషా, ముతవల్లి డిపో శంషాద్దీన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

యల్లనూరు: మండలంలోని తిమ్మంపల్లిలో అక్రమంగా విక్రయిస్తున్న 44 మద్యం సీసాలు, 8 కర్ణాటక మద్యం (టెట్రా) ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి,ఏఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్, సిబ్బందిపాల్గొన్నారు.

ఆటోనగర్‌లో ఎమ్మెల్యే ప్రచారం



నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: పట్టణంలోని ఆటోనగర్‌లో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శుక్రవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాల వద్దకు వెళ్లి యజమానులను పలకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత పేదలకు కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేదల అభివృద్ధి జరగాలంటే మరోసారి సీఎంగా జగనన్న కొనసాగాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఆటోనగర్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబుళరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, ఆలూరు రామచంద్రారెడ్డి, జావిద్ ఖాద్రి, నాగిరెడ్డి, రాబర్ట్, ఆయుబ్, జిలాన్, బాబు, గురుశంకర్, నరసింహారెడ్డి, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



సమన్వయకర్త వీరాంజనేయులు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల: పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుందామని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం మండలంలోని శివపురం, సీ బండమీదపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, జగనన్నకు ఓటు వేయాలని కోరారు. అంతకుముందు వీరాంజనేయులు, నాటక అకాడమి చైర్‌పర్సన్ ప్రమీల దంపతులను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, ఎంపీటీసీ రేణుకమ్మ, నాయకులు నాగన్న, ఎస్.నరసింహారెడ్డి, నీలకంఠారెడ్డి, పి.నరసింహారెడ్డి, చిట్రా మహేంద్ర, చిన్న తిరుపతయ్య, కొండప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, కాయల రవీంద్రయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోటంకలో రథోత్సవం

గార్లదిన్నె: మండలంలోని కోటంక కొండల్లో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. రథోత్సవానికి జిల్లా నలుమూలల నుంచే కాక ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలిరానుండడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు.

డ్రైవర్లు, క్లీనర్ల సహకారం కీలకం

గుంతకల్లు రూరల్: ఐఓసీ డిపో అభివృద్ధిలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్ల సహకారం ఎంతో కీలకం అని ఐఓసీ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్‌కే పట్నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నక్కనదొడ్డి సమీపంలో ఏర్పాటు చేసిన ఐఓసీ డిపోను సందర్శించిన ఆయన డ్రైవర్లు, క్లీనర్ల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి గదులను ప్రారంభించారు. ఐఓసీ అధికారులు సమన్వయంతో పని చేసి అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఐఓసీ అధికారులు జీఎం ఐఓసీ హరినాథ్, గుంతకల్లు చీఫ్ డిపో మేనేజర్ కేనవీన్‌కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగన్‌ను మరోసారి ఆశీర్వదించండి



పామిడిలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



యల్లనూరులో వలంటీర్లను సత్కరిస్తున్న శంకరనారాయణ, పైలా, వీరాంజనేయులు, ఆలూరు సాంబశివారెడ్డి

పామిడి/గుత్తి: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కోరారు. శుక్రవారం పామిడిలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి–ప్రజలకు మధ్య వారధులు వలంటీర్లు అన్నారు. ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధిలో పామిడి రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. గత టీడీపీ హయాంలో కేవలం జన్మభూమి కమిటీలు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే బాగుపడ్డారన్నారు. కులమతాలు, పార్టీలు బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ ఒక్క మేలు చేయని మాజీ సీఎం చంద్రబాబు, ఆయనకు వంతుపాడుతున్న దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. అనంతరం సేవారత్న అవార్డు గ్రహీతు 10 మంది వలంటీర్లను వారు నగదు బహుమతులందజేసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ శశికళ, ఈఓ చంద్రశేఖర్ ఎంపీపీ భోగతి మురళీమోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు కాయల మహేష్, నక్కా సౌభాగ్య, పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్, బోయ రామచంద్ర, ఓసీ విభాగం డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, బీసీసెల్ పట్టణ, రూరల్ కన్వీనర్లు చీమల నగేష్, ఓబులేసు, సర్పంచ్‌లు నాగేశ్వర్‌రెడ్డి, డీసీ ముత్యాల్‌రెడ్డి, సూర్యనారాయణ, మనోహర్‌రెడ్డి, బయపరెడ్డి, దామోదర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, లాలెప్ప, గోపాల్, రమేష్‌రెడ్డి, పుంజా నగేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

▸▸ గుత్తిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా గుత్తి మున్సిపాలిటీ , గుత్తి రూరల్‌లో ఒకరు సేవా వజ్ర, మరో 9 మందిని సేవా రత్న, 437 మందిని సేవా మిత్ర పురస్కారాలతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వలంటీర్ల సేవలు ఎనలేనివన్నారు. వలంటీర్ల పేరు వినపడితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భయంతో వణికిపోతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ శివాజీ రెడ్డి, చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపీపీ విశాలాక్షి, మార్కెట్‌యార్డు చైర్మన్ సునీలాయాదవ్, నాయకులు శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్ రెడ్డి, సచివాలయ పట్టణ, మండల కన్వీనర్లు రంగస్వామి, సుభాష్‌రెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, నజీర్, వరదరాజులు, నరేష్, ఫరూక్, కేవీ రమణ, మధుసూదన్ రెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం.

యల్లనూరు: వలంటీర్ల సేవలు అభినందనీయమని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త , పెనుగొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం యల్లనూరు మండల కేంద్రంలోని వైకేపీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన వలంటీర్ల వందనం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థపై ఎల్లో మీడియాతో పాటు మరి కొన్ని పత్రికలు, చానళ్లు దుష్ప్రచారం చేస్తున్నాయని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. జగన్ ప్రభుత్వం రెండో సారి అధికారంలోకి రావడానికి పార్టీ శ్రేణులతో పాటు వలంటీర్లను కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం యల్లనూరు–2 కౌసల్య, గొడ్డుమర్రి సువర్ణ (సేవా వజ్ర), గొడ్డుమర్రి పెద్దిరాజు, యల్లనూరు–2 రాజశేఖర్, యల్లనూరు–1 వినయ్‌కుమార్, వెన్నపూసపల్లి రామనాథ్‌రెడ్డి, కల్లూరు శాంతికి సేవా రాత్న పురస్కరాలను అందించారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంనాయుడు, జెడ్పీటీసీ భోగతి ప్రతాప్‌రెడ్డి, సర్పంచు పెద్ద ఓబులమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, దంతలపల్లి మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, శివనాగిరెడ్డి, గడ్డంవారిపల్లి రామకృష్ణారెడ్డి, రామాంజులరెడ్డి, నిట్టూరు శ్రీనివాసులరెడ్డి, గంగిరెడ్డి, నాగేంద్రరెడ్డి, యల్లనూరు జాఫర్, చాంద్‌బాషు, కాంట్రాక్టర్ రియాజ్, చిలమకూరు భాస్కర్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు శ్వేత, పీఆర్ ఇంజనీరు నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' .. పేదలకు వరం

శింగనమల/యల్లనూరు/యాడికి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని తరిమెల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్. శంకర్‌నాయక్ అన్నారు. శింగనమల మండలంలోని సలకంచెరువ సచివాలయం వద్ద శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రవీణ్‌కుమార్, చంద్రకళ, ఈఓఆర్డీ మురళీకృష్ణ, సీహెచ్ఓ గంగాధర్, సర్పంచ్ ఆదినారాయణ, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే యల్లనూరు మండలం దంతలపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు నాగమహేశ్వరరెడ్డి, తిమ్మంపల్లి వైద్యురాలు కీర్తన, సూపర్‌వైజర్ రాము, ఫార్మసిస్టు బాబురావు తదితరులు పాల్గొన్నారు. యాడికి మండల కేంద్రంలోని సచివాలయం–5లో నిర్వహించిన వైద్య శిబిరంలో ఈఓపీఆర్డీ వెంకటేశ్వర్లు , యాడికి పీహెచ్‌సీ వైద్యాధికారి పరమేశ్వర్, అనంతపురం వైద్య నిపుణుడు శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.